


# లలనా...లలలా

-చాగంటి నాగరాజారావు

శ్రీధర్‌కి రాజమండ్రి బదిలీ అయింది. ఆ ఊరు అతనికి కొత్త కాదు. అంతకుముందు ఆ ఊరితో శ్రీధర్‌కి కొద్ది పరిచయం వుంది. అంతో ఇంతో అనుబంధం వున్నాయి.

ఊరిలో అడుగుపెట్టిన క్షణం నుంచీ ఐశ్వర్య గుర్తుకొస్తుంది. ఆమె ఎప్పుడు ఆఫీసుకొస్తుందా అని శ్రీధర్ ఒళ్లంతా కళ్లు చేసుకుని ఆమె కోసం తనకి తెలీకుండానే ఎదురు చూసాడు.

ఆరునెలల క్రితం హైదరాబాద్‌లో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో ఆమెతో పరిచయం ఏర్పడింది. ఆ కొద్దిసేపట్లో ఆమె తనపట్ల చూపిన చనువు, అభిమానం, ఆప్యాయత కన్సర్న్ శ్రీధర్‌ని ఆమెకోసం నిరీక్షించేలా చేసాయి.

అనుకున్నట్లుగానే శ్రీధర్ ఛార్జ్ తీసుకున్నా రెండో రోజునే ఐశ్వర్య అతన్ని చూడడానికి ఆఫీసుకి వచ్చింది.

''గుర్తున్నానాండీ?'' వేనిటీ బ్యాగ్ చేత్తో ఆడిస్తూ శ్రీధర్ ఛాంబర్‌లోకి అడుగుపెట్టింది ఐశ్వర్య.

''హలో హలో! రండి రండి. నేను నిన్ననగా ఛార్జి తీసుకుంటే మీరు ఈ రోజా రావడం? కాఫీ, టీ, కూల్‌డ్రింక్... ఏం తీసుకుంటారు?'' ఆమెకు కుర్చీ ఆఫర్ చేస్తూ హడావుడి పడ్డాడు శ్రీధర్.

''మీరేమిప్పిస్తే అది తీసుకుంటాను. అది సరేగానీ ఊళ్లోకి రాగానే మీరే నాకు ఫోన్ చేయవచ్చుకదండీ. నిన్ననే మిమ్మల్ని చూడ్డానికి వచ్చేదాన్ని'' కళ్లు చిత్రంగా టపటపలాడిస్తూ వయ్యారంగా హొయలుబోయింది ఐశ్వర్య.

''అరె! మీ ఫోన్ నెంబర్ మరచిపోయానండీ. లేకపోతే నేను రాగానే మీకు ఫోన్‌చేసి నేరుగా మీ ఇంటికే వచ్చేవాడ్ని'' ఐశ్వర్యమీద ప్రేమాభిమానాలు వర్షించాడు శ్రీధర్.

ఆ సాయంత్రం శ్రీధర్ ఆఫీసులో మరెవ్వరికీ ఇంటర్‌వ్యూలు లేవు. మూడుగంటలు కూర్చుంది ఐశ్వర్య. హడావుడిగా వాచీలో టైం చూసుకుంది.

''అయ్యయ్యో! అప్పుడే ఎనిమిది గంటలయ్యిందండీ. పాపం! మీకు భోజనానికి ఆలస్యమవుతుందేమో'' కుర్చీలోంచి లేచింది వెళ్లబోయేదానిలా ఐశ్వర్య.

''ఏం ఫర్వాలేదు కూచోండి. మీలాంటి వి.ఐ.పి.లు ఎంతసేపు కూర్చున్నా నాకు సంతోషమే'' జవాన్ని పిలిచి కాఫీ తీసుకురమ్మన్నాడు శ్రీధర్.

ఇద్దరిమధ్యా చనువు తారా స్థాయికి చేరుకోవడంతో వాళ్ల ప్రవర్తనమీద ఊళ్లోనూ, ఆఫీసులోనూ కూడా ఒకటే గుస గుసలు. ఎప్పుడో ఇద్దరూ కలసి ఏ ఊరో లేచిపోతారనే అనుమానం కూడా అంద రూ వ్యక్తం చేయసాగారు. ఆమెని ఎలా గోలా తీసుకుపోయి మంచి క్యాంపు వేయా లని శ్రీధర్ పథకం వేస్తుండగా ట్రాన్స్‌ఫరయ్యింది.

వారంరోజుల తరువాత ఐశ్వర్య మళ్లీ ఆఫీసుకొచ్చింది. అప్పటిదాకా పనిభారంతో విసిగించే సందర్శకులతో విసుగెత్తిన శ్రీధర్‌కి ఐశ్వర్యని చూడగానే ఒక్కసారిగా ప్రాణం లేచి వచ్చింది.

''హాయ్ మేడం! రండి'' ఆమెను సాదరంగా ఆహ్వానించాడు. జవాన్ని పిలిచి కాఫీ తెమ్మన్నాడు శ్రీధర్.

''చిన్న పనిమీద వచ్చానండీ. నేను ఫలానా అని ధృవపత్రం కావాలి'' అంది ఐశ్వర్య. నిజానికి ఆ ధృవపత్రం ఏనాడో తీసుకుంది. కానీ శ్రీధర్‌తో కాలక్షేపం కబుర్లు చెప్పడానికి ఆమెకిదో వంక.

ఎప్పటిలాగే ఇద్దరూ కబుర్లలో పడ్డారు. టైమ్ తెలియడంలేదు. కొంతసేపటికి ఆమె పైట అలవోకగా జారిపోయింది. ఐశ్వర్య కావాలనే అలా చేసింది. నిర్మోహమాటంగా ఆమెను నఖశిఖ పర్యంతం పరీక్షగా చూస్తూ ఆమె శరీరాన్ని అన్నిచోట్ల చూపులతో గుచ్చేస్తూ కళ్లతో తాగేస్తున్నాడు శ్రీధర్. ఆమె సౌందర్యానికి ముగ్ధుడై లోకాన్ని మరచిపోతున్నాడు. అతని చిలిపి చూపులు గమనించి మరిన్ని శృంగార ప్రదర్శనలు చేసి అతన్ని రెచ్చగొడుతోంది ఐశ్వర్య.


''మొన్న మీ ఇంటికొచ్చాను. మీరు హైదరాబాద్ వెళ్లారని తెలిసింది. మీరు వెళ్లేటప్పుడు చెప్తే నేను కూడా వచ్చేవాణ్ణి కదండీ. మీరు నాలుగురోజులు ఊళ్లో లేకపోవడంతో నాకేమీ తోచలేదు'' తన మనసులోని చిలిపి ఊహల్ని ఒకటొకటే పరోక్షంగా బయటపెట్టాడు.

''ఇప్పటికే హైదరాబాద్‌కి రెండుసార్లు వెళ్లాను. చాలా ఖర్చయ్యింది. ఈసారి మీరు తీసుకువెళ్తానంటే వస్తాను'' వయ్యారంపోతూ అంది ఐశ్వర్య.

శ్రీధర్ ఆనందం అవధులు దాటింది. సెలవు దొరగ్గానే ఐశ్వర్యతో కలసి హైదరాబాద్‌కో, తిరుపతికో క్యాంపువేసి ఆమెను సొంతం చేసుకోవాలనీ, ఆ అనుభవాన్ని పంచుకుని ఆమె అందాన్ని జుర్రుకోవాలని ప్లాన్ వేసాడు.

ఆ రాత్రి మాటలు పూర్తయ్యేసరికి రాత్రి పదిగంటలయింది. ఐశ్వర్య తన ఛాంబర్‌లో అడుగుపెట్టిందంటే ఆరోజు ఇతరులకు ఇంటర్‌వ్యూ వుండదన్నమాటే. నిజానికి ఆ ఊళ్లో వున్న సమస్యలు బహుశా మరే ఊళ్లోనూ వుండవు. ఎప్పుడో సెలవు పెట్టి పోదామనుకున్నాడు శ్రీధర్. కానీ ఒక్క ఐశ్వర్య స్నేహం కోసం ఆ ఊళ్లో అన్ని సమస్యలనీ సహనంతో ఓర్పుగా భరించాడు.

ఇద్దరిమధ్యా చనువు తారాస్థాయికి చేరుకోవడంతో వాళ్ల ప్రవర్తనమీద ఊళ్లోనూ, ఆఫీసులోనూ కూడా ఒకటే గుసగుసలు. ఎప్పుడో ఇద్దరూ కలసి ఏ ఊరో లేచిపోతారనే అనుమానం కూడా అందరూ వ్యక్తం చేయసాగారు. ఆమెని ఎలాగోలా తీసుకుపోయి మంచి క్యాంపు వేయాలని శ్రీధర్ పథకం వేస్తుండగా ట్రాన్స్



పరయ్యింది.

ఇదీ ఒకందుకు మంచిదే. తాను వెళ్లబోయే కొత్త ఊర్లో ఐశ్వర్య ఎవరో ఎవరికీ తెలియదు. తన బంధువులమ్మాయని చెప్పి ఆమెతో తన క్వార్టర్స్‌లోనే మురిపాలు తీర్చుకోవచ్చునిపించింది శ్రీధర్‌కు.

ట్రాన్స్‌ఫర్ వచ్చిన నాలుగురోజులకి రిలీవు అయ్యాడు శ్రీధర్. రిలీవు అయి ఆఫీసులో అందరి దగ్గర వీడ్కోలు తీసుకుని బయటకి వచ్చి కార్లో కూర్చున్నాడు. కారు కదిలేలోగా ఐశ్వర్య రానే వచ్చింది.

''నమస్కారమండీ. ట్రాన్స్‌ఫర్‌మీద కొత్త ఊరికి వెళ్తున్నట్టున్నారు. అక్కడ దుర్గ అని నా స్నేహితురాలుంది. ఇదే అడ్రస్. ఆమెను అడిగానని చెప్పండి'' అంది ఐశ్వర్య.

''ఓ తప్పకుండా. అక్కడ స్థిరపడగానే మీకు ఫోన్ చేస్తాను. నన్నూ, మీ స్నేహితురాల్నీ చూడ్డానికి మీరు కూడా తప్పకుండా రావాలి'' అన్నాడు శ్రీధర్.

''ఓ... మీరు పిలవడమే ఆలస్యం. రాకుండా వుంటానా?'' అంది ఐశ్వర్య.

ఆ మరుసటిరోజే కొత్త ఊళ్లో చార్జి తీసుకున్నాడు శ్రీధర్. మనిషి ఊరు వదిలి వచ్చాడుగానీ అతని మనసంతా ఐశ్వర్యే ఆక్రమించుకుంది. కళ్లు మూసినా తెరిచినా తాను ఐశ్వర్యతో గడిపిన మధుర క్షణాలే గుర్తొస్తున్నాయి. కొత్త ఊళ్లో స్థిరపడగానే ఐశ్వర్యకి ఫోన్‌చేసి రప్పించుకోవాలనే ఊహల్లో తేలియాడాడు శ్రీధర్. ఆమె స్నేహితురాలు దుర్గ కోసం వాకబు చేసాడు. కొత్త ఊళ్లో చేరి మూడురోజులైనా ఐశ్వర్యకి ఫోన్ చేయడం వీలుపడలేదు. ఆఫీసు పని వత్తిడితో రేపు రేపని మూడురోజులు గడిపేసాడు.

నాలుగోరోజు- ''సార్! తమరు దుర్గ అనే అమ్మాయి కోసం కబురు చేసారుట. ఆమే తమర్ని కలవాలని వచ్చింది'' అన్నాడు ఆఫీసు జవాను లోపలకొచ్చి.

''రమ్మను'' అన్నాడు శ్రీధర్.

తలుపు తీసుకుని శ్రీధర్ ఛాంబర్‌లో అడుగుపెడుతూ ''నమస్కారమండీ. నా పేరు దుర్గ. ఇంతకుముందు మీరు పనిచేసిన ఊళ్లో వున్న ఐశ్వర్య నా స్నేహితురాలు'' లోపలకొస్తూనే ఆమె పరిచయం చేసుకుంది.

ఒక్కసారి ఆమెకేసి ఎగాదిగా చూసాడు శ్రీధర్.

''ఫెన్‌టాస్టిక్'' ఆమెను చూడ్డంతోటే అనుకున్నాడు శ్రీధర్. దుర్గ లోపలికి అడుగిడుతుంటే సాక్షాత్తు దేవేంద్రలోకం నుంచి రంభ దిగి వచ్చి తనను సమీపిస్తున్నట్లనిపించింది. పరిచయ కార్యక్రమం పూర్తయ్యాక కాసేపు కూర్చుని ''మళ్లీ వస్తానండీ'' అని సెలవు తీసుకుని వెళ్లిపోయింది.

'బహుశా అందానికి నిర్వచనం దుర్గానేమో' అనుకున్నాడు శ్రీధర్. ఆమె వెళ్లాక ఆమెను గురించే ఆలోచనలు. ఆమె అందం అతన్ని మర్చిపోనివ్వడంలేదు. ఫైల్సు కుప్పల్లా పేరుకుపోతున్నా అతని ఆలోచనలు మాత్రం దుర్గ నుంచి మరల్చడం కష్టమైపోతోంది. ఏ ఫైలు చూసినా దుర్గ అనే రెండక్షరాలే. ఆమె రూపురేఖలే కనిపిస్తున్నాయి.

నాలుగురోజులు ఎలా గడిచాయో తెలీలేదు. రాత్రి పదిగంటలయింది. ఎంతసేపటికీ శ్రీధర్‌కి నిద్ర పట్టడంలేదు. ఆమెను గూర్చిన ఆలోచనలు నిద్ర పోనివ్వడంలేదు.

ఫోన్ మోగింది. తీసుకున్నాడు శ్రీధర్.

''నేను సార్. అసిస్టెంట్ ఇంజనీర్ మూర్తిని మాట్లాడుతున్నాను''

''ఎక్కడ్నుంచి?''

''మా ఊర్నుంచే సార్. ఏమిటి సార్ ఈ అన్యాయం? కొత్త ఊరికి వెళ్లి నాలుగురోజులు కాకుండానే మమ్మల్నందర్నీ మర్చిపోయారా సార్? పాపం ఐశ్వర్య మేడంగారు మీ గురించి రోజూ అడుగుతున్నారు'' అన్నాడు మూర్తి.

ఆ మాటలకి శ్రీధర్ మౌనంగా వుండిపోవడంతో మళ్లీ తానే మాట్లాడాడు మూర్తి.

''సార్! నాదో చిన్న సందేహం. ఐశ్వర్యగారు మీకు లైన్ వేస్తోందేమోనని నా అనుమానం సార్. ఒకసారి ఆవిడకు ఫోన్ చేసి మాట్లాడకూడదు?''

నేను అక్కడుండగా ఆ ప్రయత్నంలోనే ఉన్నాను. అప్పుడది నిజం. కానీ ఈ ఊరొచ్చాక దుర్గ అనే మరో అజంతా శిల్పం తారసపడింది. ఇప్పుడామెతో రిలేషన్స్ మెయిన్‌టెయిన్ చేయడంలో బిజీగా వున్నాను. అందుకే ఐశ్వర్యకి ఫోన్ చేయడం వీలుపడలేదు. బహుశా పడదేమో? ఫోన్ పెట్టేసాడు శ్రీధర్.

★